క్లుప్తంగా

ఆగస్టు 10న క్విజ్ పోటీలు

హన్మకొండ చౌరస్తా: గ్రేటర్ వరంగల్ క్రిస్టియన్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో డాక్టర్ విలియంకేరీ 264వ జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 10న క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మార్టిన్‌లూథర్, కాకిలేటి అబ్రహం, సుప్రియ సర్వేశ్‌లు శనివారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. కాజీపేటలోని ఎక్లేసియా ఫుల్ గాస్పల్ చర్చ్, హనుమకొండలోని సీబీసీ, వరంగల్‌లోని సీబీసీ మూడు కేంద్రాల్లో రాతపరీక్ష, మౌఖిక, ఫైనల్ క్విజ్ మూడు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. 18 నంచి 40 సంవత్సరాల వయస్సు మధ్య గల వారు ఎవరైనా పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు ఈ నెల 31న సాయంత్రం 5 గంటల లోపు పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు 99894 00896, 98493 05878, 83328 62007 నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

సోషలిజం లక్ష్యంగా సమరశీల పోరాటాలు



కరపత్రం ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

హసన్‌పర్తి: సోషలిజం సాధించడమే లక్ష్యంగా సమరశీల పోరాటాలు చేస్తున్నామని సీపీఐ సీనియర్ నాయకుడు మోతె లింగారెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లాపురంలో సీపీఐ తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభ కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి లింగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వర్గ, వర్ణ రహిత సమాజ నిర్మాణం కోసం క్రియాశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ మండల కార్యదర్శి శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాజమౌళి, రాజయ్య, దామోదర్, చిరంజీవి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు కుమారస్వామి, తిరుపతి పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉత్తమ ఫలితాలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నరేందర్‌రెడ్డి

హసన్‌పర్తి : క్రమశిక్షణతోనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం మొదటి సంవత్సరం విద్యార్థుల స్వాగతోత్సవ కార్యక్రమం జగతి గార్డెన్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి నరేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీయడానికి సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఇంటర్, వివిధ పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను మెమొంటోతో సత్కరించారు.అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేనకా జ్యువెల్లర్స్‌లో డైమండ్ నగల ప్రదర్శన



మహిళలకు డైమండ్ నగలను చూపిస్తున్న సత్యనారాయణ

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ చౌరస్తాలోని మేనకా జ్యువెల్లర్స్‌లో మూడు రోజుల పాటు డైమండ్ నగల ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు నిర్వాహకుడు వి.సత్యనారాయణ తెలిపారు. ఎగ్జిబిషన్‌లో భాగంగా క్యారెట్ ధర రూ.47,999 తగ్గింపుతో పాటు రూ.3 లక్షల వరకు నగలు కొనుగోలు చేసిన కస్టమర్లకు బంగారు నాణెం ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. పాత బంగారు నగల ఎక్స్ఛేంజ్ లో ప్రతీ గ్రాముకు రూ.50 అదనంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. బంగారం, డైమండ్ జువెల్లర్స్ వివిధ రకాల మోడల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వెంకట్, అవినాష్, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి కిట్ల పంపిణీ

కాజీపేట: గ్రేటర్ పరిధి కాజీపేట 63వ డివిజన్ అంబేడ్కర్ నగర్‌లో శనివారం సాయంత్రం గ్రేటర్ మున్సి పాలిటీ పారిశుద్ధ్య సిబ్బందికి సానిటరీ కిట్లను కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ పంపిణీ చేశారు. దాదాపు 60 మంది పారిశుద్ధ్య సిబ్బందికి కిట్లను అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, జవాన్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ఆలయం ముస్తాబు

- నేడు మహంకాళి బోనాల వేడుకలు
- భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేసిన యువకులు

కాజీపేట : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే మహంకాళి బోనాల వేడుకకు కాజీపేటలోని ఆలయం ముస్తాబైంది. ప్రతీ ఏటా ఆషాఢ మాసం చివరి ఆదివారం (జూలై 20న) వైభవంగా భక్తులు ఉత్సవాలు నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. పట్టణంలోని విష్ణుపురిలో కొలువైన మహంకాళి ఆలయం నుంచి మహిళలు పసుపుతో తయారు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని భక్తుల కోలాహలం, నృత్యాల మధ్య పుర వీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహిస్తారు. ఆదివారం సాయంత్రం రథయాత్ర సాగనుంది. ఆ రోజు తెల్లవారుజాము నుంచే బోనాలతో భక్తులు ఊరేగింపుగా వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. భక్తుల సౌకర్యాల కోసం స్థానిక యువకులు ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు.



కాజీపేటలో ముస్తాబైన మహంకాళి ఆలయం

ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణ...

గంభీరమైన శరీరంతో పెద్దపెద్ద మీసాలు, కాళ్లకు గజ్జెలు, ఒంటినిండా పసుపు రాసుకుని చేతిలో కొరడా పట్టుకుని నాట్యం చేసే పోతరాజుల విన్యాసాలు ఈ బోనాల పండుగ ప్రత్యేకత. జిల్లా నలుమూలల నుంచి హిజ్రాలు తప్పకుండా ఉత్సవాల అగ్రభాగాన నిల్చి బోనాలు ఎత్తుకుని చేసే నృత్యాలు ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంటాయి. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఉత్సవాల్లో కీలక భూమిక పోషించడంతో పాటు అమ్మవారిని దర్శించుకుంటారు.



కొలువుదీరిన మహంకాళి అమ్మవారు

తవుడు లారీ బోల్తా..



హసన్‌పర్తి పరిధి చింతగట్టు కెనాల్ బ్రిడ్జిపై శనివారం రాత్రి 11.30 గంటల సమయంలో తవుడులోడ్‌తో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. బ్రిడ్జిపై అడ్డంగా పడడంతో ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. లారీడ్రైవర్‌కు గాయాలయ్యాయి.

– హసన్‌పర్తి

విమానాశ్రయ పనులు ప్రారంభించాలి

మామునూరు : విమానాశ్రయాన్ని యుద్ధప్రాతిపాదికన పనులు ప్రారంభించి వరంగల్ నగర ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్నారపు సాంబమూర్తి డిమాండ్ చేశారు. శనివారం ఖిలావరంగల్ మండలం మామునూరు ఎయిర్‌పోర్ట్ ఎదుట డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భూ నిర్వాసితులకు తక్షణమే పరిహారం చెల్లించి పనులను ప్రారంభించాలంటూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారులు సూచించిన విధంగానే రన్‌వే పొడిగింపునకు 253 ఎకరాల భూమిని సేకరించి ఇవ్వాలని కోరిందన్నారు.

టీచర్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

- ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు



సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఎస్‌టీయూ బాధ్యులు

విద్యారణ్యపురి: టీచర్ల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్‌టీయూ) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కామగోని రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్‌టీయూ హనుమకొండ మండల అధ్యక్షుడు మహేందర్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు పరమేశ్వర్, సెక్రటరీ శివకోటి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



హన్మకొండ చౌరస్తా : హనుమకొండ బాలసముద్రంలోని ప్రజాభవన్‌లో శనివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కాజీపేట మండలానికి చెందిన 42 మందికి రూ.42,04,842 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మామిండ్ల రాజు, విజయశ్రీరజాలీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సాంకేతిక విద్య నేర్చుకోవాలి

ఖిలా వరంగల్: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఏఐ, రోబోటిక్స్ ఆధారితతో బోధించే విద్య నేర్చుకోవాలని వందన హైస్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ఆడెపు విజయకుమారి సూచించారు. శనివారం శివనగర్‌లోని వందన హైస్కూల్ ప్రాంగణంలో సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో ఏఐ ఆధారిత రోబోటిక్స్ ద్వారా నేర్చుకునే పాఠ్యాంశాలు, డిజిటల్ సాంకేతిక అంశాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.

సంక్షిప్త సమాచారం

హైకోర్టు తీర్పుపై నాయీబ్రాహ్మణుల నిరసన



హన్మకొండ చౌరస్తా: నాయీబ్రాహ్మణేతరులకు రక్షణ కల్పించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు తమను ఎంతో కలిచివేసిందని హనుమకొండ పట్టణ చౌరస్తా నా యీబ్రాహ్మణ సేవా సంఘం బాధ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పును ఖండిస్తూ శనివారం నిరసన తెలిపారు. దేశ చరిత్రలో అనాదిగా కులవృత్తినే ఆధారంగా జీవిస్తున్న కుటుంబాల్లో నాయీబ్రాహ్మణులు ఒకరని, అలాంటి మా వృత్తి పై కార్పొరేట్లు కత్తిపెట్టి మా పొట్టకొడుతుంటే చూస్తు ఎలా ఊరుకుంటామని ప్రశ్నించారు.


ప్రతిభను వెలికితీసేందుకు కార్యక్రమాలు

విద్యారణ్యపురి : తమలోని సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు దోహదం చేస్తాయని హనుమకొండలోని ప్రభుత్వ పింగిళి మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. శనివారం కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులు చదువుతో పాటు తమకు ఇష్టమైన సాంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. సాంస్కృతిక విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.లక్ష్మీకాంతం, డాక్టర్ మమత, డాక్టర్ అరుణ, కె.రాజేశ్వరి, పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని పూజలు

వరంగల్ చౌరస్తా : వర్షాలు కురిసి, పాడి పంటలు విస్తారంగా దిగుబడులు రావాలని వేడుకుంటూ శనివారం వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆవరణంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అధ్యక్ష,కార్యదర్శులు గోనెల రవీందర్, బూరెల సత్యనారాయణ, కోశాధికారి ఇరుకు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



కాజీపేట రూరల్ : కాజీపేట జంక్షన్‌లోని రైల్వే క్యా బిన్ సమీపంలో బోడ గుట్టకు వెళ్లే మార్గంలో శనివారం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉండటాన్ని జీఆర్‌పీ పోలీసులు గుర్తించారు. జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి కథనం వివరాల ప్రకారం .. రైలు పట్టాల మధ్య ఖాళీ ప్రదేశంలో గుర్తుతెలియని సుమారు 35 ఏళ్ల వయస్సు వ్యక్తి మృతి చెందాడు. మృతుడు ఆరోగ్య సమస్యల వల్ల గానీ ఇతర కారణాలతో గానీ మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతుడు బ్లాక్ కలర్ జీన్స్‌ప్యాంటు, బ్లాక్ అండ్ ఆరెంజ్ కలర్‌తో లైన్స్ గల టీ షర్టు ధరించాడు. ఛాతిపై పుట్టుమచ్చ ఉంది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు కాజీపేట జీఆర్పీ పోలీస్‌స్టేషన్‌లో లేదా 9440027342, 9948348070 నంబర్‌లో సంప్రదించాలని హెడ్‌కానిస్టేబుల్ కోరారు.

గోదావరిలో తెలంగాణా వాటా వదులుకోవద్దు



మాట్లాడుతున్న రాజేందర్

కేయూ క్యాంపస్ : గోదావరిలో తెలంగాణా వాటాను వదులుకోవద్దని కాకతీయ యూనివర్సిటీ బీఆర్‌ఎస్‌వీ ఇన్‌చార్జ్ జెట్టి రాజేందర్ డిమాండ్ చేశారు. ఏపీ ప్రభుత్వం నిర్మించే బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణాకు అన్యాయం జరుగుతుందని అన్నారు. శనివారం బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో కేయూలోని మహిళా ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చిన హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కలకోట్ల సుమన్, బాధ్యులు పాల్గొన్నారు.

'సెయింట్ గాబ్రియల్స్'లో ఇన్వెస్టిచర్

కాజీపేట రూరల్ : కాజీపేట సెయింట్ గాబ్రియల్స్ హైస్కూల్, ప్రైమరీలో శనివారం ఇన్వెస్టిచర్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ వేముల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్నికైన విద్యార్థి నాయకులను అభినందించి మాట్లాడారు. కార్యక్రమంలో స్కూల్స్ ప్రిన్సిపాల్ బ్రదర్ జోసెఫ్ అమలరాజన్, కరస్పాండెంట్ బ్రదర్ పి.టి.జోసెఫ్, కోఆర్డినేటర్ రఘునాథ్,పాల్గొన్నారు.

సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలి

హన్మకొండ : విద్యుత్ వినియోగదారులు గమనించిన సమస్యలను అధికారులు, సిబ్బంది దృష్టికి తీసుకురావాలని టీజీ ఎన్పీడీసీఎల్ హనుమకొండ ఎస్ఈ జి.సాంబరెడ్డి, వరంగల్ ఎస్ఈ కె.గౌతంరెడ్డి సూచించారు. ప్రధానంగా ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ తీగలు, ఎత్తు తక్కువగా ఉన్న లైన్లు, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెలు, వంగిన స్తంభాలు, రోడ్డుకు పై నుంచి వెళ్తున్న తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్లు, ఇతర సమస్యలు గమనించిన వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని వారు వే ర్వేరు ప్రకటనలో కోరారు. ఎలాంటి విద్యుత్ సమస్యనైనా టోల్ ఫ్రీ నెంబర్ 1912కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు.

పారా తైక్వాండో క్రీడాకారులకు చేయూత

వరంగల్ స్పోర్ట్స్: పారా తైక్వాండో క్రీడాకారులకు ఆర్థిక చేయూతకు భరోసా కల్పించడంపై హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ పారా తైక్వాండో అసోసియేషన్ పక్షాన సెక్రటరీ ఎల్లావుల గణేష్ యాదవ్ శనివారం శాట్ చైర్మన్ శివసేనారెడ్డిని హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 26 నుంచి ఆగస్టు 2వరకు మలేషియాలో జరగనున్న 10వ ఆసియా పారా తైక్వాండో చాంపియన్‌షిప్‌కు భారత్ నుంచి ముగ్గురు పారా తైక్వాండో క్రీడాకారులు, ఒక కోచ్ ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు ఆర్థికసాయంతో పాటు కావాల్సిన వసతులను ప్రభుత్వ పక్షాన కల్పించేలా శివసేనారెడ్డి చర్యలు తీసుకుంటానని భరోసా కల్పించడం సంతోషంగా ఉందని తెలిపారు. కొత్త క్రీడాపాలసీలో పారా క్రీ డాకారులకు సైతం సమాన హక్కులను కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ విద్యార్థులపై ఎందుకు వివక్ష

కేయూ క్యాంపస్ : పూలే విదేశీ విద్యాజ్యోతి పథకం కింద విదేశాలకు పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను పెంచకుండా బీసీ విద్యార్థులపై సీఎం రేవంత్‌రెడ్డి వివక్ష చూపుతున్నారని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు విమర్శించారు. ఈ పథకానికి బీసీ విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరుతూ సీఎంకు లేఖ రాసినట్లు ఆయన శనివారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాజ్యోతి పథకం కింద ప్రతి ఏడాది విదేశాలకు పంపే విద్యార్థుల సంఖ్యను 300 నుంచి 800లకు పెంచే ప్రతిపాదిత ఫైల్ బీసీ సంక్షేమ శాఖ నుంచి పది నెలల క్రితమే సీఎంకు వచ్చినా ఆ ఫైల్‌పై సంతకం పెట్టకుండా సీఎం తాత్సారం చేస్తున్నారన్నారు.

స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

కాజీపేట: స్థానిక నిరుద్యోగ యువతకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో వందశాతం ఉద్యోగ అవకాశాలను కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి డిమాండ్‌చేశారు. 63వ డివిజన్ ఏఆర్‌ఆర్ నగర్ కాలనీలో శనివారం ఏర్పాటు చేసిన సీపీఐ మండల శాఖ ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుల ఏకపక్ష నిర్ణయాలతో రైల్వేలో ప్రాంతీయేతరుల హవా కొనసాగుతుందన్నారు. సమావేశానికి స్వరూప అధ్యక్షత వహించగా ఎల్లేష్, ఎస్ఏ స్టాలిన్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన దేవాలయ కమిటీ ప్రతినిధులు



వరంగల్ చౌరస్తా : కాశిబుగ్గలోని కాశీవిశ్వేశ్వర, రంగనాయక స్వామి ఆలయాలకు రూ.2.50 కోట్ల నిధులు కేటాయించడంపై రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కమిటీ ప్రతినిధులు శనివారం ఆమె నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ ఆవరణలో నిర్మించే ఫంక్షన్ హాల్‌ను వాస్తుతో ని ర్మించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అంబి సాంబరాజు, రంగనాథ స్వామి దేవాలయం మాజీ అధ్యక్షుడు వంగరి రవి, కమిటీ సభ్యులు, దే వాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, రజ నీకాంత్, సందీప్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

మార్కెట్‌లో సమస్యలు పరిష్కరించాలి

వరంగల్ కూరగాయల మార్కెట్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆమె నివాసంలో కలిసి మంత్రి కొండా సురేఖకు విజ్ఞప్తి చేశారు. కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్పొరేటర్లు అనిల్‌కుమార్, ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

టీబీ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

- డీఎంహెచ్ఓ అప్పయ్య



మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ అప్పయ్య

నయీంనగర్ : ట్యూబర్ క్యూలోసిస్ (టీబీ) వ్యాధి నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, టీబీ ముక్త్‌భారత్‌లో భాగంగా దీర్ఘకాలిక వ్యాధులున్న ప్రతీ ఒక్కరికీ పరీక్షలు నిర్వహించాలని హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య అన్నారు. శనివారం లష్కర్‌సింగారం పీహెచ్‌సీలో టీబీ నియంత్రణ, వైరల్ ఫీవర్స్, రెగ్యులర్ కార్యక్రమాలపై డాక్టర్లు, వైద్య ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ ఎరాడికేషన్‌లో భాగంగా వైద్యులు, వివిధ కేడర్లకు చెందిన ఉద్యోగులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి కచ్చితంగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షల అనంతరం వ్యాధి నిర్ధారణ జరిగితే వారికి తగిన మందులు ఇవ్వడంతో పాటు జాగ్రత్తలు సూచించాలన్నారు. కార్యక్రమంలో టీడీసీఓ డాక్టర్ హిమబిందు, ఎంఓ డాక్టర్ రజాహైదర్, సూపర్‌వైజర్లు ఇమ్మడిబాబు, మరియా థమాస్, శ్రీనివాస్, సిబ్బందిపాల్గొన్నారు.

అపరిచితులపై అప్రమత్తంగా ఉండాలి

- యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సీఐ శ్యాంసుందర్



సమావేశంలో మాట్లాడుతున్న యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సీఐ శ్యాంసుందర్

మామునూరు: సైబర్ నేరాలపై జాగ్రత్తతో పాటు వీధుల్లో సంచరించే అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్ సూచించారు. శనివారం వరంగల్ బెస్తం చెరువు సమీపంలోని సిల్వర్ హైస్కూల్‌లో ఎఫ్‌ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే.కవిత అధ్యక్షతన బాలల అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఐ హాజరై వాల్‌పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఇన్‌స్ట్రాగామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్, స్నాప్‌చాట్, గూగుల్ పట్ల సైట్లను చూడకుండా జాగ్రత్త ఉండాలని సూచించారు. అపరిచితులు ఇచ్చే డ్రగ్స్ కలిపిన చాక్లెట్లు, బిస్కెట్లు బహుమానాలకు ఇచ్చే వాటిని తిరస్కరించాలని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాల ఇప్పిస్తామని ముఠాలకు చిక్కి మోసపోవద్దన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఉచిత టోల్ ఫ్రీ నెంబర్స్ 100,112, 181, 1098, 1930 కు కాల్ చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్సై సుధాకర్, ఏఎస్ఐ భాగ్యక్ష్మి, కిరణ్, మౌనిక, పాఠశాల డైరెక్టర్ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలి



మాట్లాడుతున్న డాక్టర్ అనీస్ సిద్ధిఖీ

న్యూశాయంపేట : స్థానిక ఎన్నికలలోపే ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని ఉద్యకారుల ఆకాంక్ష వేదిక డిమాండ్ చేసింది. శనివారం ములుగు రోడ్డులోని ముస్లిం కమ్యూనిటీ సెంటర్‌లో ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. స మావేశానికి డీటీఎఫ్ రాష్ట్ర నాయకుడు ఓం బ్రహ్మం అధ్యక్షత వహించగా భారత్ బచావో జాతీయ నాయకులు వెంగళ్ రెడ్డి, రామ్‌బ్రహ్మం, శాంతి సంఘం అధ్యక్షుడు డాక్టర్ అనీస్‌సిద్దిఖీ, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రాంమూర్తి తదితరులు వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమ సంఘాల వేదికగా 30 మందితో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ కుమారస్వామి, మల్లయ్య, బాబా ఖాదర్ వలీ, రవీందర్‌రావు, రాజ్ మహ్మద్ పాల్గొన్నారు.

ఘనంగా బ్యాంకుల జాతీయీకరణ దినోత్సవం



చెక్కులు పంపిణీ చేస్తున్న బ్యాంకు అధికారులు

వరంగల్ చౌరస్తా : బ్యాంకుల జాతీయీకరణ దినోత్సవం సందర్భంగా శనివారం ప్రగతి ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమారం, హన్మకొండ, వరంగల్ బ్రాంచ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. వరంగల్ బ్రాంచ్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్యాంక్ అఫ్ ఇండియా ఫీల్డ్ జనరల్ మేనేజర్ మనోజ్ కుమార్ శ్రీవాస్తవ, ఎస్.ఎం. ఈయూసీ చీఫ్ మేనేజర్ సురేంద్ర సింగ్ చౌహాన్, ఆర్‌బీసీ. చీఫ్ మేనేజర్ దీపక్ కుజుర్‌లు హాజరయ్యారు. వ్యవసాయ సంబంధిత రుణాలు, స్వయం సహాయక గ్రూపులకు రుణాలపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులను, ఆర్‌పీలను సత్కరించి, చెక్కులు పంపిణీ చేశారు. బ్యాంకు ముఖ్య అధికారులు బి.రాజేష్, బి.గోపీకృష్ణ, జీవన్‌బాబు, ప్రవీణ్ కుమార్, కరుణశ్రీ, విజయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా బోనాల వేడుకలు



హన్మకొండ: బోనాలతో ప్రదర్శన నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు

హన్మకొండ : హనుమకొండ రాంనగర్‌లోని షైన్ ఉన్నత పాఠశాలలో బోనాల పండుగను వైభవంగా జరుపుకున్నారు. శనివారం మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు బోనాలు తయారు చేసి నెత్తిన ఎత్తుకుని పోతురాజుల విన్యాసాల మధ్య ప్రదర్శన నిర్వహించారు. విద్యా సంస్థల చైర్మన్ మూగల కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షైన్ విద్యా సంస్థల డైరెక్టర్ మూగల రమ, ప్రిన్సిపాల్ ప్రగతి రెడ్డి పాల్గొన్నారు.



వరంగల్ చౌరస్తా: శ్రీ చైతన్య స్కూల్‌లో బోనాలతో విద్యార్థినులు

శ్రీ చైతన్య పాఠశాలలో

వరంగల్ చౌరస్తా : వరంగల్ నర్సంపేట రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కో–ఆర్డినేటర్లు తిరుమల రెడ్డి, సరిత, కల్యాణి హాజరయ్యారు. విద్యార్థిని విద్యార్థులను వివిధ వేషధారణలో సిద్ధం చేసి మన పండగల విశిష్టతలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ వెంకటేష్, చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య,డీ జీఎం చేతన్, ఇన్‌చార్జ్‌లు ప్రవీణ్, శిరీష, సంగీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శం

- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



వేలేరు: రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ధర్మసాగర్/వేలేరు : దేశంలో ఎక్కడాలేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్, వేలేరు మండల కేంద్రాల్లోని రైతు వేదికల్లో కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. ధర్మసాగర్‌లో 924 నూతన రేషన్ కార్డులతో పాటు మండలానికి చెందిన 17మందికి సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. వేలేరు మండలంలో 439 మందికి కొత్త రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ కొత్తరేషన్ కార్డులు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు కూడా ఇస్తున్నట్లు గుర్తుచేశారు. హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ధర్మసాగర్, వేలేరు తహసీల్దార్లు సదానందం, హెచ్. కోమి, ఎంపీడీఓలు లక్ష్మీప్రసన్న, అనిల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దంచికొట్టిన వాన

వరంగల్ అర్బన్ : నగరంలో శనివారం రాత్రి వర్షం దంచికొట్టింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండవేడితో ఉక్కపోతకు గురైన నగర జనజీవనం కుండపోత వానకు తడిసి ముద్దయ్యారు. చల్లటి గాలులు, వర్షంతో సేదతీరారు. సుమారు రెండుగంటల పాటు ఏకధాటిగా కురిసిన వర్షంతో వరద నీరు పోటెత్తింది. రాత్రి వేళల్లో వ్యాపార, వాణిజ్య సంస్థలను నుంచి ఇంటిముఖం పడుతున్న వారు ఎక్కడికి అక్కడ స్తంభించిపోయారు. వర్షాల కో సం ప్రత్యేక పూజాలు చేస్తున్న వారు హమ్మయ్య ఎ న్నాళ్లకు ఇంత పెద్ద వాన అంటూ హర్షం వ్యక్తం చేశారు.